# మొహరం పండుగను ప్రశాంతంగా జరుపుకోండి

**- శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు - అందరూ సోదరభావంతో మెలగాలి**

**- జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్**



రాజంపేట (కాకతీయ) జులై 04: జిల్లా ప్రజలందరూ మొహరం వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, అన్నమయ్య జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలుంటాయన్నారు. గ్రామ పెద్దలు, చిన్న, పెద్ద తేడా లేకుండా ఉత్తేజభరితంగా జరుపుకునే ఈ వేడుకలలో అల్లర్లకు తావుండరాదన్నారు అందరూ సోదరభావంతో మెలగాలని సూచించారు. జిల్లాలో మొహరం పండుగ వేడుకలు ప్రశాంత వాతావరణంలో ముగిసే విధంగా సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు.చట్ట విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మొహరం వేడుకలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

## అల్లూరికి ఘన నివాళులర్పించిన కమాండెంట్

**-విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు**


**-11వ పోలీస్ బెటాలియన్ కమాండెంట్ కే.ఆనంద రెడ్డి**



సిద్దవటం (కాకతీయ) జులై 04: స్వాతంత్ర్య సమరయోధుడు, విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు 127 జయంతి వేడుకలను సిద్ధవటం మండలంలోని భాకరాయపేట గ్రామ సమీపంలో ఉన్న ఏపీఎస్పీ 11వ పోలీసు బెటాలియన్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా బెటాలియన్ కమాండ్మెంట్ కే.ఆనందరెడ్డి హాజరై సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి సాయుధ విప్లవాన్ని ఉదృతం చేసిన గొప్ప దేశభక్తుడు అల్లూరి సీతారామరాజు అని అభివర్ణించారు.బ్రిటిష్ పాలకులను సైన్యాన్ని తన కార్యకలాపాలతో భయబ్రాంతులకు గురిచేసిన తీరు బ్రిటిష్ ప్రభుత్వంలో భయాందోళనకు గురిచేసిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అల్లూరి స్పూర్తితో ముందుకు వెళ్తాం

**- అల్లూరి సీతారామ రాజు విగ్రహానికి ఘననివాళులు అర్పించిన చమర్తి జగన్ మోహన్ రాజు**



రాజంపేట (కాకతీయ) జులై 04: మన్యం వీరుడు అల్లూరి సీతారామ రాజు స్పూర్తితో ముందుకు వెళ్తామని,దోపిడి దారుల కబంధ హస్తాల నుండి ప్రజలను రక్షించేందుకు,దేశ స్వతంత్ర వికాసానికి పోరాడుతూ ఎదురు నిలిచిన దేశ భక్తుడు అల్లూరి అని, మన్యం ప్రజల దీనస్థితిగతులను పరిశీలించి బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను మేల్కొల్పారన్నారు మన్యం వాసుల కష్టాలను కడతెర్చటానికి తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చేయాలని సీతారామరాజు నిర్ణయి%శీ%చుకున్నారన్నారు. భారత స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప యోధుడు మన్యం వీరుడు అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు అని ఆయన అడుగు జాడల్లో నడుస్తూ సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తామని నేడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆ మహానీయుడిని ప్రతి ఒక్కరం స్మరించుకోవాలని రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు జగన్ మోహన్ రాజు తెలియజేశారు. అల్లూరి విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శరత్ కుమార్ రాజు,విశ్వనాథ్ రాజు, సుబ్రహ్మణ్యం రాజు, సతీష్ రాజు, శివరామరాజు, సూర్యనారాయణ రాజు, సురేంద్ర, మేడికొండ రవి, కళాధర్, వెంకటేశ్వర నాయుడు, పరుశురాం నాయుడు, తేజల ఆనంద్, శంకర్రాజు, సురేష్ యాదవ్, సుధీర్ రాజు, తులసి నాగేంద్ర పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.








# వైసీపీ ప్రభుత్వంలో ఊరిలో త్రాగు నీరు లేకపోయినా మద్యం ఏరులై పారింది

- కూటమి ప్రభుత్వంలో సంక్షేమం,అభివృద్ధి సమపాళ్లలో
- ఒక వైపు సుపరిపాలన తొలి అడుగు
- మరో వైపు నీటి సమస్యకు పరిష్కారం
- కట్టావారిపల్లి లో తొలి అడుగు కార్యక్రమం లో త్రాగునీటి బోరును ప్రారంభించిన చమర్తి జగన్ మోహన్ రాజు





రాజంపేట (కాకతీయ) జులై 04: రాష్ట్ర ప్రభుత్వం యొక్క సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమాన్ని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు ఒక వైపు సంక్షేమం,మరోవైపు అభివృద్ధి కార్యక్రమాలతో కొనసాగిస్తున్నారు.శుక్రవారం ఉదయం రాజంపేట రూరల్ పరిధిలోని కట్టా వారిపల్లి లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం తో పాటు ప్రజలకు త్రాగునీటి బోరు ను కూడా ప్రారంభించి అటు పార్టీ కి ఇటు ప్రజలకు ఒకే సారి ప్రభుత్వం తరుపున సంక్షేమం మరియు అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమంతో పాటు అభివృద్ధిని కూడా సమపాళ్లల్లో చూసుకోవడం కూటమి ప్రభుత్వం యొక్క గొప్పతనం అని, అలాగే చేపడుతున్న పథకాలు ప్రజలకు మేలు చేసేందుకే అని,గత ప్రభుత్వం లాగా ఊరిలో త్రాగు నీరు లేకపోయినా మద్యం జోరుగా పారించి దోచుకు తిన్నారని, అందుకే ప్రభుత్వం వచ్చి ఏడాది సందర్భంగా ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లి ప్రస్తుతం అందుతున్న పాలన గురించి, భవిష్యత్తులో కావలసిన పథకాల గురించి వివరిస్తున్నాం అని ఆయన తెలిపారు.

### కూటమి ప్రభుత్వానికి ,జగన్ రాజు కు కృతజ్ఞతలు తెలిపిన కటారు వారి పల్లి గ్రామస్తులు

ఎన్నో ఏళ్లుగా తాము పడుతున్న నీటి కష్టాలు తీర్చిన కూటమి ప్రభుత్వానికి,చమర్తి జగన్ మోహన్ రాజు కు కట్టావారిపల్లి ప్రజలు మరియు మహిళలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సమస్యను తెలుసుకొని వెంటనే బోరు వేయించి నీటి సమస్య తీర్చినందుకు చాలా ఆనందంగా ఉందని,తమకు మంచి చేసిన కూటమి ప్రభుత్వానికి రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తికి రుణపడి ఉంటామని వారు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఆయన వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పారా సుబ్బారాయుడు, బాపనయ్య నాయుడు, రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు గన్నేసుబ్బ







నరసయ్య నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు బాసినేని వెంకటేశ్వర్ల నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, కమ్మ సంఘం అధ్యక్షుడు శివ నారాయణ చౌదరి, పోలి చెరువు ప్రెసిడెంట్ నాగినేని నాగేశ్వర్ నాయుడు, దివాకర్ నాయుడు, మేడి కొండు రవి, వరదయ్య గారి పల్లి కేసి సుబ్రహ్మణ్యం, కే సతీష్, ఎంపీటీసీ నాగార్జున, సర్పంచ్ హరి, చిన్న బి, రామయ్య, మహేష్, ప్రకాష్, తమ్మినేని రామ నర్సింహులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ టెక్కమో మల్లికార్జున నాయుడు, వెంకటయ్య, దగ్గుపాటి వెంకటేశ్వర్ల నాయుడు, యువ నాయకులు పరుశురాం నాయుడు, మాచినేని బాలాజీ, రాజశేఖర్, అమ్మినేని సాయి, ప్రశాంత్, దగ్గుపాటి రవి, దగ్గుపాటి శ్రీనివాసులు, సురేంద్ర, కళాధర్, శ్రీనివాసులు, ముల్లగూరి మని, ప్రభుత్వ ఇంజనీరింగ్ అధికారులు, టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగినది.

# తన జీవితాన్ని దేశమాత స్వేచ్ఛ కోసం సమర్పణ చేసిన మన్యం వీరుడు అల్లూరి

**- జిల్లా అదనపు ఎస్పీ వెంకటాద్రి**





రాజంపేట(కాకతీయ) జులై 04: అన్నమయ్య జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి అదనపు ఎస్పీ వెంకటాద్రి శుక్రవారం పూల మాల వేసి, పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 1897 జులై 4న విశాఖపట్నం జిల్లా పాండ్రంగిలో జన్మించారు. అయితే పెరిగింది మాత్రం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లులో. రామరాజు తండ్రి వెంకట రామరాజు, తల్లి సూర్యనారాయణమ్మ. 9వ తరగతి వరకు చదివిన అల్లూరి.. సంస్కృతం, జోతిష్యశాస్త్రం, జాతక శాస్త్రం, విలువిద్య, గుర్రపు స్వారీలో ప్రావీణ్యం పొందారు. 1917లో విశాఖపట్నం జిల్లా క్రిష్ణదేవీపేట ద్వారా మన్యంలోకి అడుగుపెట్టారు. మన్యం ప్రజల దీన స్థితిగతులను పరిశీలించి, బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధం కావాలని మన్యం ప్రజలను మేల్కొల్పారు. మన్యం వాసుల కష్టాలను కడతేర్చటానికి, తెల్లదొరల దోపిడీని ఎదుర్కోవడానికి గిరిజనులకు అండగా నిలిచి పోరాటం చెయ్యాలని సీతారామరాజు నిర్ణయించుకున్నారు. వారికి తమ హక్కులను వివరించి, వారిలో ధైర్యాన్ని పెంపొందించి, అన్యాయాలను ఎదిరించే విధంగా తయారుచేశారు. మన్యం లోని గిరిజనులను సమీకరించి, వారిని దురలవాట్లకు దూరంచేసి, వారికి యుద్ధవిద్యలు, గెరిల్లా యుద్ధపద్ధతులు నేర్పి వారిని పోరాటానికి సిద్ధం చేశారు. భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. సీతారామరాజు. భారత స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుడు, మన్యం వీరుడు, అగ్గి పిడుగు అల్లూరి సీతారామరాజు . మన్యం ప్రజల హక్కుల కోసం, స్వాతంత్ర్యం కోసం పోరాడి 27 ఏళ్ల చిన్న వయసులోనే ప్రాణ త్యాగం చేసిన విప్లవ జ్యోతి అల్లూరి. రెండేళ్ల పాటు బ్రిటిషర్లకు కంటిమీద కనుకులేకుండా చేసిన సీతారామరాజు.. తనను నమ్ముకున్న ప్రజల కోసం ప్రాణత్యాగం చేశారని అదనపు ఎస్పీ వెంకటాద్రి తెలిపారు. కాగా నేడు అల్లూరి సీతారామరాజు జయంతి ఈ సందర్భంగా ఆ మహావీరుడిని ప్రతి ఒక్కరం స్మరించుకోవాలన్నారు.

## మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు

**- పోతు గుంట రమేష్ నాయుడు**



రాజంపేట (కాకతీయ) జులై 04: అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సందర్భంగా రాజంపేటలోని ఆర్ అండ్ బి బంగ్లా వద్ద ఉన్నటువంటి అల్లూరి సీతారామరాజు విగ్రహానికి శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పోతుగుంట మాట్లాడుతూ భారతమాత బానిస సంకెళ్లను తెంపుటకు ఆంగ్లేయులనెదిరించిన ధీరుడు, తన జీవితాన్ని దేశమాత స్వేచ్ఛ కోసం సమర్పణ చేసిన మన్యం వీరుడు అణువణువునా దేశభక్తినీ, ఆత్మ లోని జీవశక్తిని నింపుకొన్న అరివీర భయంకరుడు.. ఆంగ్లేయుల తూటాలకు ఎదురు నిలిచి బాణమై నిలిచిన రుద్రుడు శ్రీ అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుకోగల ఆదినారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు హిమగిరి యాదవ్, బిజెపి పట్టణ అధ్యక్షులు వివి రమణ, బిజెపి మండల ఉపాధ్యక్షులు ప్రసాద్ రాజు,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి ఎం గిరీష్, బీజేపీ నాయకులు తోట నగేష్, పట్టణ ఉపాధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి మహోజ్వల శక్తి

**- మన్యం వీరుడు అల్లూరి దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలి**

**- అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన**

**: డిఆర్ఓ మధుసూదన్ రావు**



రాజంపేట (కాకతీయ) జులై 04: స్వరాజ్య సంగ్రామ చరిత్రలో అల్లూరి ఒక మహోజ్వల శక్తని మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని డిఆర్ఓ మధుసూదన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి కలెక్టరేట్లో లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు యువజన సర్వీసుల శాఖ, స్టెప్ ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి సీతారామరాజు 128 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి డిఆర్ఓ మధుసూదన్ రావు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మన్యం వీరుడు అల్లూరి స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన మహనీయుడన్నారు. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయమని నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులకు అండగా నిలిచి బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడని, ఆయన చూపిన ధైర్యం తెగువ భావితరాలకు ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో యువజన సర్వీసుల శాఖ సీఈఓ సాయి గ్రేస్ లీ , మేనేజర్ వివి సుబ్బరాయుడు,డిఇఓ సుబ్రహ్మణ్యం, ఏపీ టూరిజం అధికారి నాగభూషణం వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి ప్రభుత్వ అధికారులు కృషి చెయ్యాలి

**- ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి**

నందలూరు కాకతీయ జూలై 4: మండల అభివృద్ధికి అధికారులు సమిష్టిగా కృషి చెయ్యాలని మండల అధ్యక్షులు మేడ విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో రాధాకృష్ణన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మేడ విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా మండల అభివృద్ధి కొరకు ప్రతి అధికారి, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. అనంతరం మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మోహన్, వైస్ ఎంపీపీలు నాయన పల్లి అనుదీప్, తుమ్మల భావన, ఎంపీటీసీలు సోమిశెట్టి సునీత, కసిరెడ్డి రమేష్ రెడ్డి, పునగాని వెంకటసుబ్బమ్మ, సుభాన్ భాష, స్రవంతి, మోదుగుల సుబ్బమ్మ, సర్పంచులు, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




# పార్టీలో కష్టపడి పనిచేసే వాళ్ళకి పదవి

**- గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి తేడా అని ప్రజలకు వివరించాలి - సంస్థాగతంగా టిడిపి కి ఎదురులేదు**

**- భవిష్యత్తులో రాజంపేటలో తెలుగుదేశం జెండా ఎగరేల కృషి చేయాలి - రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు**

రాజంపేట (కాకతీయ) జులై 04: పార్టీలో కష్టపడి పనిచేసేవాళ్లే పదవులు తీసుకోవాలని, పార్టీ కోసం పని చేసే ఆసక్తి ఉన్నవారికి, టిడిపిలో కష్టపడుతున్న వారికి మాత్రమే పదవులు దక్కుతాయని, ఇందులో ఎలాంటి పైరవీలకు తావు లేదని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం రాజంపేట ఏబి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో జరిగిన నియోజకవర్గ స్థాయి సుపరిపాలన తొలి అడుగు శిక్షణా శిబిరంలో నియోజకవర్గ అబ్జర్వర్లు, భీమినేని చిట్టిబాబు, సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ కిరణ్ కుమార్ గారు, మండల అబ్జర్వర్లు వెంకటేశ్వరరాజు, రమణ, వారితో కలిసి ఆయన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కూల్చడంతో పాలన మొదలు పెడితే, మన ప్రభుత్వం నిర్మించడంతో మొదలుపెట్టిందని, కూల్చడానికి కష్టపడాల్సిన అవసరం లేదని కానీ నిర్మించడానికి చాలా కష్టపడాల్సిన అవసరం ఉందని, అందుకే ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు పేరుతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఇంటికి వెళ్లి వారి అభిప్రాయాలను తెలుసుకొని మరింత మెరుగైన పాలన ఇచ్చేందుకు సిద్ధమైందన్నారు. అలాగే దేశంలోనే అత్యంత టెక్నాలజీ వినియోగించుకుని నడుస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, ఇక్కడ ఎవరు ఏం చేస్తున్నారో, ఏ కార్యకర్త ఎంత పని చేస్తున్నారో, పార్టీ కోసం ఎవరు కష్టపడుతున్నారు అనేది అధిష్టానానికి అన్ని లెక్కలు ఉన్నాయని, ఎవరో పైరవీ చేస్తే ఎవరికీ పదవులు రావని, కావున పదవుల కోసం ఎవరిని కాక పట్టాల్సిన అవసరం లేదు కానీ పార్టీ కోసం పని చేయాల్సిన అవసరం అయితే మాత్రం ఎంతో ఉందని ఆయన తెలియజేశారు. తొలి అడుగు పేరుతో ఇంటింటికి వెళు_న్న ప్రతి కార్యకర్త గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను స్పష్టంగా వివరించాలని, భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాలు పథకాల గురించి తెలియజేయాలని ఆయన సూచించారు. అలాగే తెలుగుదేశం పార్టీకి సంబంధించి ప్రతి నాయకుడు కార్యకర్త కుటుంబ సభ్యుడు తో సమానమని, కావున కలసికట్టుగా పనిచేసి రాజంపేటలో తెలుగుదేశం జెండా ఎగిరేల చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అలాగే సంస్థాగతంగా దేశంలోని అత్యంత బలంగా ఉన్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, కావున సంస్థాగతంగా బాధ్యతలు స్వీకరించాలనుకున్నవారు తప్పనిసరిగా పార్టీకి క్రమశిక్షణ గల కార్యకర్తగా నిరంతరం పనిచేసే ఆలోచన ఉంటేనే పదవులు తీసుకోవాలని, గ్రామాలలో ప్రజలను, కార్యకర్తలను సమన్వయపరచుకొని ప్రభుత్వ పథకాలను, విధానాలను వారికి తెలియజేయాల్సిన బాధ్యత గ్రామస్థాయి కన్వీనర్లకే ఉంటుందని ఆయన తెలియజేశారు. రాజంపేట నియోజకవర్గంలో క్యాడర్ ఉన్న గెలుపు కు దూరంగా ఉన్న మనం భవిష్యత్తులో టిడిపి జెండా ఎగరవేసి అధిష్టానానికి బహుమతిగా అందించాలని వారు తెలియజేశారు. గత వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలతో పాటు, వారి పాలనకు మన పాలన అందుతున్న పథకాలు, భవిష్యత్తులో అందించే పథకాలు అభివృద్ధిపై గ్రామ గ్రామన ప్రతి ఒక్క కుటుంబానికి అర్థమయ్యే రీతిలో తెలియజేస్తూ వారి సమస్యలను కూడా పరిష్కరించేలా ముందుకు వెళ్లడమే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య ఉద్దేశం అని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అబ్జర్వర్ చిట్టిబాబు, సంస్థాగత ఎన్నికల అబ్జర్వర్ కిరణ్ కుమార్, మండల అబ్జర్వర్ వెంకటేశ్వరరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, రాష్ట్ర కార్యదర్శి ఇడిమడకల కుమార్. టిడిపి మండల అధ్యక్షులు గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, డి ఆర్ ఎల్ మని, భానుగోపాల్ రాజు, కళ్ళే రెడ్డప్ప, క్లస్టర్ ఇన్చార్జిలు కొల్లి రెడ్డయ్య నాయుడు, పసుపులేటి ప్రవీణ్ కుమార్, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు యూనిట్ ఇన్చార్జీలు క్లస్టర్ ఇన్చార్జీలు బూత్ ఇన్చార్జీలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.







## అభివృద్దే లక్ష్యంగా విజన్ 2047

**- రాజంపేట నియోజకవర్గ అభివృద్ధి సమీక్ష సమావేశం లో పాల్గొన్న చమర్తి**





రాజంపేట (కాకతీయ) జులై 04: అభివృద్దే లక్ష్యం గా విజన్ 2047 ముఖ్య ఉద్దేశం అని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు.శుక్రవారం 2047 లక్ష్యానికి చేపట్టవలసిన అభివృద్ధి పనులపై పక్కాగా ప్రణాళికలు తయారు చేసేందుకు నియోజకవర్గంలోని సబ్ కలెక్టర్ నైదియాదేవి మరియు రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు మరియు రాజంపేట తహసిల్దార్, ఎంపీడీవో లతో కలిసి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ పేదరికం లేని సమాజం అనేది మంత్రంగా తయారు కావాలని ఆర్థిక అసమానతలు తగ్గించాలని ప్రభుత్వం ప్రజలు ప్రైవేటు భాగస్వామ్యతో బి ఫోర్ విధానంలో పేదరిక నిర్మూలన చేయాలని సూచించారు. ఇందుకోసం మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు 10 సూత్రాలతో విజన్ 2047 లక్ష్యాలను ఒక నివేదికగా తయారుచేసి విడుదల చేశారని తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారు కావాలని మొదటి సూత్రంగా ప్రతి ఒక్కరికి ఉద్యోగ ఉపాధి కల్పనే రెండోసూత్రమని చెప్పారన్నారు. దీంతోపాటు పరిశ్రమలు ఏర్పాటును ప్రోత్సహిస్తూ నాణ్యత కలిగిన ఉద్యోగాలు ఇచ్చే దిశగా కృషి చేయమన్నారు. ప్రపంచంలో తగ్గుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని రాష్ట్రంలో జనాభా హెచ్చుతగ్గుల సమన్వయం చేయటాన్ని ఉద్యమంగా చేపట్టాలని సూచించారని తెలిపారు ప్రతి ఒక్కరికి నైపుణ్య శిక్షణ ఇప్పించి మానవ వనరుల అభివృద్ధి చేయడం మూడో సూత్రంగా ఉందని తెలిపారు.ఒకప్పుడు 2020 తో భవిష్యత్తు ను ఎలా అయితే నిర్మించారో నేడు విజన్ 2047 పేరుతో మరో విప్లవానికి రూపకల్పన చేస్తున్నారని ఆయన అన్నారు.







## శాస్త్రోక్తంగా శ్రీ సౌమ్యనాథ స్వామివారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ



నందలూరు (కాకతీయ) జూలై 4 : అన్నమయ్య జిల్లా నందలూరులోని శ్రీసౌమ్యనాథ స్వామి వారి ఆలయంలో జూలై 05 నుండి 13వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు శుక్రవారం సాయంత్రం అంకురార్పణ చేపట్టారు. ముందుగా సాయంత్రం 6 గంటల నుండి పుణ్యాహవచనం, మృత్సంగ్రహణం, సేనాధిపతి ఉత్సవం అనంతరం శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలకు అంకురార్పణం నిర్వహించారుజూలై 05వ తేదీ శనివారం ధ్వజారోహణంతో శ్రీ సౌమ్యనాథస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందులో భాగంగా ఉదయం ఆలయంలో పలు కైంకర్యాలు నిర్వహించనున్నారు. ఉదయం 10.30 - 11.00 గం.ల వరకు సింహలగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించనున్నారు. అదేరోజు సాయంత్రం 05 గం.లకు ఊంజల్ సేవ, రాత్రి 07.00 గం.లకు యాళివాహనం, చతుస్థానార్చనము జరుగనున్నాయి. బ్రహ్మోత్సవాల్లో ప్రతిరోజు ఉదయం 8 గంటలకు, రాత్రి 7 గంటలకు వాహనసేవలలో స్వామివారువిహరిస్తారు. సౌమ్యనాథ స్వామివారి ఆలయ నిర్మాణానికి 11వ శతాబ్ధంలో చోళవంశరాజు కుళోత్తుంగ చోళుడు శ్రీకారం చుట్టినట్లు చరిత్ర చెబుతోంది. చోళ, పాండ్య, కాకతీయ, విజయనగర రాజులచే 17వ శతాబ్దం వరకు ఆలయం నిర్మాణం కొనసాగి, మట్టిరాజుల కాలంలో ఆలయం ప్రసిద్ధి చెందింది. 12వ శతాబ్దంలో కాకతీయ ప్రతాపరుద్రుడు రాజగోపురం కట్టింటినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. ప్రసిద్ధ వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యుల జన్మస్థలమైన తాళ్ళపాక గ్రామం నందలూరుకు దగ్గరలో ఉన్నందున అన్నమాచార్యుల వారు శ్రీవారిని దర్శించి స్వామివారిపై కీర్తనలు రచించినట్లు ప్రతీతి. ఈ ఆలయంలో ఎటువంటి దీపం లేకున్నా స్వామివారు ఉదయం నుండి సాయంకాలం వరకు దేదీప్యమానముగా వెలుగొందే విధముగా ఆలయమును నిర్మించడం ఒక అద్భుతం. సంవత్సరంలో ఏదో ఒకరోజు సూర్యకిరణాలు స్వామి వారి పాదాలపై ప్రసరించే విధముగా శిల్పులు నిర్మించారు. 05 వ తేదీ

ఉదయం ధ్వజారోహణం

రాత్రి ,యాలి వాహనం

06 వ తేదిఉదయం , పల్లకీ సేవరాత్రి హంస వాహనం07 వ తేదీ

ఉదయం ,పల్లకీ సేవ

రాత్రి , సింహ వాహనం

08 వ తేదిఉదయం , పల్లకీ సేవరాత్రి %-% హనుమంత వాహనం


09 వ తేదిఉదయం , శేష వాహనం,రాత్రి %-% గరుడ వాహనం10వతేదీఉదయం ,సూర్యప్రభ వాహనంరాత్రి , చంద్రప్రభ వాహనం11 వ తేదిఉదయం , ఆర్జిత కల్యాణోత్సవం (ఉదయం 10 గంటలకు)

రాత్రి గజ వాహనం

12 వ తేదీఉదయం, రథోత్సవం (ఉదయం 08 గంటలకు)

రాత్రి అశ్వవాహనం

13,వతేదీఉదయం,చక్రస్నానంరాత్రి,,ధ్వజావరోహణంజూలై



11వ తేదీ ఉదయం 10 గంటలకు ఆర్జిత కల్యాణోత్సవం జరుగనుంది. గృహస్తులు(ఇద్దరు) రూ.500/- చెల్లించి ఈ కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదాలు బహుమానంగా అందజేస్తారు. జూలై 14న సాయంత్రం 6 గంటలకు పుష్పయాగం జరుగనుంది. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్ట్, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలను చేపడుతారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ దిలీప్, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## మామిడి రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

**- నక్కజిత్తుల ఆలోచనలతో వైసిపి నాటకాలు**

**- మెరుగైన రేట్లను ప్రభుత్వం అందిస్తుంది**

**- సిండికేట్లకు కొమ్ముకాసేందుకే జగన్ చిత్తూరు పర్యటన**

**- రాజంపేట టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు**

రాజంపేట (కాకతీయ) జులై 04: మామిడి రైతులకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తూ ఫ్యాక్టరీలు కొనుగోలు చేయాల్సిన ధరలు 8 రూపాయలుగా, అలాగే ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ నాలుగు రూపాయలతో కలిపి 12 రూపాయలుగా అందిస్తుంటే, తప్పుడు ఆలోచనలతో జిత్తుల మారి వేషాలతో సిండికేట్లతో రైతులను దోచుకుంటున్న వారికి అండగా నిలిచేందుకు జగన్ రెడ్డి చిత్తూరు పర్యటన చేస్తున్నారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది మామిడి దిగుబడి అయిందని, ఎగుమతులు లేక గత ఏడాది 1.5 లక్షల మెట్రిక్ టన్నుల పల్ప్ మిగిలిపోయిందని, ఈ కారణాలను ముందే గ్రహించి ప్రభుత్వం తగు చర్యలు తీసుకుందని, వైసిపి హయాంలో నాలుగు రూపాయల నుండి ఆరు రూపాయలకు పడిపోయిన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అయితే తాము రైతులకు మెరుగైన



రేట్లు కల్పించేందుకు పనిచేస్తుంటే వైసీపీ నాయకులకు అంశాలలో నడుస్తున్న అనేక ఫ్యాక్టరీలు సిండికేట్ గా రైతులను దోచుకుంటుంటే జగన్ రెడ్డి సిండికేట్లకు మద్దతు పలికేందుకు చిత్తూరు జిల్లా పర్యటన చేయడం సిగ్గుచేటని ఆయన తెలియజేశారు. ప్రభుత్వం ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని ఆదేశాలు ఇచ్చిన పట్టించుకోకుండా మూడు రూపాయలకు కొనుగోలు చేసేందుకు సిద్ధమైన పిఎల్ఆర్ ఫుడ్ మీ పెద్దిరెడ్డి కుటుంబానివి కావా అని ఆయన ప్రశ్నించారు. వైసీపీ నేత ప్రకాష్ రెడ్డికి చెందిన సిజిఆర్ ఫుడ్స్ మూడు రూపాయలకే రైతుల నుండి బెదిరించి కొనుగోలు చేయడం నిజం కాదని ఆయన ప్రశ్నించారు. కావాలని తక్కువ రేట్లకు కొనుగోలు చేయించి సిండికేట్ గా మారి వైసిపి నేతల ఆధ్వర్యంలో నడుస్తున్న ఫ్యాక్టరీలలో ఎందుకు తక్కువకు కొనుగోలు చేస్తున్నారని, ఎస్సీ ఎస్టీ నియోజకవర్గాలలో అధికంగా పండే మామిడిని తక్కువ ధరకు కొనుగోలు చేసేలా కుట్రలు పని తిరిగి ప్రభుత్వంపై విమర్శలు చేసేందుకు రాజకీయ యాత్రల పేరుతో దిగజారుడు రాజకీయాలు చేస్తున్న వైసీపీకి తగిన గుణపాఠం రైతులే చెప్తారని, ఇప్పటికే రైతుల కోసం కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడి మామిడి రైతులకు మంచి ధర లభించేలా చర్యలు తీసుకుంటున్నామని, కర్ణాటకలో రేట్లు ఎక్కువగా ఉన్నాయని రైతులను మభ్యపెడుతున్నారని, నిజానికి కర్ణాటకలో అతి దారుణంగా మండీల దగ్గర రెండు రూపాయలు, ఫ్యాక్టరీల వద్ద నాలుగు రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మామిడి రైతుల బాధలను అర్థం చేసుకొని ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసి సబ్సిడీ కింద నాలుగు రూపాయలు ఇవ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి మ్యాంగో ఫల్ప్ మీద జిఎస్టి ని పూర్తిగా తొలగించాలని, జ్యూస్ ల మీద ఐదు శాతానికి జీఎస్టీ తగ్గించాలని కోరామని, మామిడి రైతులకు వందకు వందశాతం కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, వైసిపి నాయకులు తమ ఫ్యాక్టరీల్లో సిండికేట్ గా మారి రైతులను దగా చేస్తూ సమస్యలు సృష్టిస్తూ, వారే ప్రభుత్వం పై బురద చల్లి ఎందుకు ప్రయత్నిస్తున్నారని, అందుకు జగన్ రెడ్డి పర్యటనల పేరుతో తిరగడం తప్ప రైతులకు గాని ప్రజలకు కానీ చేసిందేమీ లేదని ఆయన ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో గీతాంజలి విద్యాసంస్థల అధినేత రమణ, కోటయ్య నాయుడు, కళాధర్, పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి, రవి నాయుడు, సురేంద్ర పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గంజాయి నియంత్రణే లక్ష్యంగా ...

**- ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో ఆకస్మిక తనిఖీలు**

**- జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్**

రాజంపేట (కాకతీయ) జులై 04: ంరైళ్ళలో గంజాయి అక్రమ రవాణ నియంత్రణే లక్ష్యంగా ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లో లోకల్ పోలీసు, జి.ఆర్.పి., ఈగల్ మరియు ఆర్.పి.ఎఫ్ పోలీసులతో సంయుక్తంగా బృందాలను ఏర్పాటు చేసి, ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్లుగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపిఎస్ మాట్లాడుతూ - ఈగల్ ఐజి ఆకే రవికృష్ణ ఆదేశాలతో గంజాయి అక్రమ రవాణా ను నియంత్రించేందుకు ఈగల్, లోకల్ పోలీసు, గవర్నమెంట్ రైల్వే పోలీసు మరియు రైల్వే ప్రొటక్షన్ పోలీసులతో ప్రత్యేకంగా బృందాలను ఏర్పాటు చేసి, ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ప్రెస్ ట్రైన్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించామన్నారు. గంజాయి ప్రధానంగా ఒడిస్సా రాష్ట్రం నుండి ఇతర ప్రాంతాలకు ట్రెయిన్స్ ద్వారా అక్రమంగా రవాణ అవుతుందన్న సమాచారంతో ప్రత్యేకంగా ట్రెయిన్స్ ను లక్ష్యంగా చేసుకొని తనిఖీలు చేపట్టామన్నారు. ఈ బృందం రైల్వే కోడూరు రైల్వే స్టేషనులో ఎక్కి రాజంపేట రైల్వే స్టేషన్ చేరుకొనేలోగా అన్ని భోగీల్లో క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించామన్నారు. ఈ తనిఖీల్లో పాల్గొన్న పోలీసు సిబ్బందికి, అధికారులకు ముందుగా ప్రయాణికులతో వ్యవహరించాల్సిన తీరు గురించి రాజంపేట ఎస్ఐ. యం.రామదాసు వారికి దిశా నిర్ధేశం చేశారు. ముంబై సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ ట్రైన్ లోని అన్ని భోగీల్లో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, బ్యాగులను, లగేజ్, సూట్కేసులను నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సహాయంతో క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. తనిఖీలో ఎటువంటి గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాలు లభించలేదన్నారు. రాష్ట్రంలో గంజాయిని నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రత్యేకంగా ఈగల్ టీమ్స్ ను నియమించిందన్నారు. ఈగల్ టీమ్స్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజున వివిధ ట్రెయిన్స్ లో తనిఖీలు చేపట్టామన్నారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణ, విక్రయాలు, వినియోగం గురించి సమాచారాన్ని టోల్ ఫ్రీ నంబరు 1972కు అందించాలని జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ప్రజలను కోరారు. ఈ తనిఖీల్లో రాజంపేట ఎస్ఐ యం. రామదాసు, పోలీస్ సిబ్బంది ఈగల్ టీం సిబ్బంది. జీఆర్పి మరియు రైల్వే పోలీసులు, డాగ్ స్క్వాడ్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.






5 శనివారం
జూలై 2025
11
కాకతీయ
పల్నాడు

## మైనర్ కాలవ మరమ్మత్తులు పరిశీలించిన యరపతినేని

మాచవరం(కాకతీయ)జూలై 4 : పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల మండలం కామేపల్లి గ్రామం నుండి మాచవరం మండలంలోని గంగిరెడ్డి పాలెం వరకు వున్న మైనర్ కాలువలను, గురజాల శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పరిశీలించటం జరిగింది.అనంతరం కాలువల మరమ్మత్తు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించటం జరిగింది. ఈ కార్యక్రమంలో మాచవరం మరియు పిడుగురాళ్ల మండలాలకి చెందిన రైతులు మరియు ఇరిగేషన్ అధికారులు పాల్గొనటం జరిగింది.



# ఘనంగా మొహారం పండుగ నిర్వహణ





పిడుగురాళ్ల(కాకతీయ)జూలై 4 : పట్టణ బంగారపు కోట్ల బజార్లో ఉన్న రెండుపీర్ల చావడిలో 7వ రోజు మొహరం పండుగ అర్ధరాత్రి దాటిన తర్వాత ఎంతో నియమనిష్ఠలతో ముస్లిం సోదరులు పీర్ల పండుగ జరిపించారు. ఎంతోమంది భక్తులు పీర్లకు తమ మొక్కలను చెల్లించుకుంటూ వాయిద్యాల నడుమ సేరా తీసుకొచ్చి పీర్లకు అలంకరించారు. అర్ధరాత్రి తమ మొక్కలు చెల్లించుకుంటూ నిప్పుల గుండం (అలావులో) నడుస్తూ తమ భక్తిని చాటుకున్నారు. మొహరం సంబరాలు తిలకించటానికి మహిళలు పిల్లలు అధిక సంఖ్యలో తరలివచ్చారు. పట్టణ రూరల్ ఎస్సై మోహన్ రావు ఆధ్వర్యంలో ఎలాంటి అల్లర్లు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## నేను సైతం జూనియర్ డాక్టర్లుకు బాసటగా ఉంటా

- డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి

- గత రెండు రోజులుగా వైద్య విద్యార్థులపై జరుగుచున్న దాడులు చాలా దారుణం

- వైద్య విద్యార్థులపై దాడి అంటే ఒక వ్యవస్థపై(ఆరోగ్య) దాడి చేసినట్లే..



పిడుగురాళ్ల(కాకతీయ)జూలై 4 : వైద్య విద్యార్థులు తమ చదివిన చదువు పర్మనెంట్ రిజిస్ట్రేషన్ కోసం శాంతియుత పోరాటం చేయటం ఈ ప్రజాస్వామ్యంలో తప్పా తమ హక్కుల కోసం పోరాటం చేయడం భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కుల్ అని డాక్టర్ అశోక్ కుమార్ అన్నారు. వీళ్ళు వైద్య విద్యార్థులే కాదు భవిష్యత్తు తరాలకు ఆరోగ్య సంరక్షకులు జూనియర్ డాక్టర్లకు న్యాయం జరగాలి వారి గౌరవాన్ని కాపాడాలి నేను సైతం వారికి బాసరగా నిలబడతా అని డాక్టర్ అశోక్ కుమార్ అన్నారు. జూనియర్ డాక్టర్లకు వెంటనే పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం మొదలు పెట్టాలని ప్రభుత్వాన్ని డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క వైద్యుడు జూనియర్ డాక్టర్లకు మద్దతు పలకి వారికి బాసటగా నిలబడాలని పిడుగురాళ్ల కు చెందిన డాక్టర్ చింతలపూడి అశోక్ కుమార్ కోరారు.

## అప్పుల్లో రికార్డు సృష్టించిన కూటమి ప్రభుత్వనికి శుభాకాంక్షలు

- రాష్ట్రం ఆఫ్రికా దేశంలోని సుడాన్‌గా మారనుంది

- గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



పిడుగురాళ్ల(కాకతీయ)జూలై 4 : సంవత్సర పాలనలోనే 1,60,000 కోట్ల రూపాయలు అప్పుచేసి రికార్డ్ సృష్టించిన కూటమి ప్రభుత్వనికి శుభాకాంక్షలు తెలిపిన గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి. ఆనాడు తెలుగుదేశం అనుబంధ చానల్స్ ఇలా అప్పులు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందని ప్రచారం చేశారు మరి ఇప్పుడు ఆ చానల్స్ ఏమైపోయాయి? మూగబోయాయా? లేదా కులం పోయాయా? మీ కలానికి ఏమైంది? అమ్ముడుపోయారా ?ఈరోజు ఎందుకు రాయలేకపోతున్నారు? ఎందుకు మేధావులు మాట్లాడటం లేదనీ ప్రశ్నించారు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి. ఇలాగే అప్పులు చేసుకుంటూ రాష్ట్రాన్ని విధ్వంసం చేస్తే రాష్ట్రం ఆఫ్రికా దేశంలోని సుడాన్ అవుతుందని కాసు మహేష్ రెడ్డి తెలిపారు.



## పిడుగురాళ్ల ఆర్టీసీ ఉద్యోగుల నిరసన ప్రదర్శన

పిడుగురాళ్ల(కాకతీయ)జూలై 4 : రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల ఆర్టీసీ డిపోలో ఉదయం ఎర్ర రిబ్బన్లు ధరించి విధులకు హాజరైన ఉద్యోగులు మధ్యాహ్నం గ్యారేజీ గేటు వద్ద నిరశన కార్యక్రమం నిర్వహించిన ఉద్యోగులు.ఈ కార్యక్రమానికి పిడుగురాళ్ల డిపో ప్రెసిడెంట్ కే శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో జోనల్ పబ్లిసిటీ సెక్రటరీ షేక్ దస్తగిరి జిల్లా సి ప్రెసిడెంట్ ఓ సుశీల జిల్లా జాయింట్ సెక్రెటరీ షేక్ అమీర్ హంజా జిల్లా అసిస్టెంట్ సెక్రటరీ వరప్రసాద్ మరియు డిపో సెక్రటరీ బంగారు శ్రీనివాసరావు డిపో ట్రెజరర్ సిహెచ్ రామారావు గ్యారేజీ అధ్యక్షులు రాజారాం మరియు డిపో కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.. కార్యక్రమం అనంతరం 36 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సంబంధిత డిపో మేనేజర్ కు అందజేయడంతో పాటు జిల్లా రాష్ట్ర సంబంధిత ఉన్నతాధికారులు కూడా ఈ వినతి పత్రాన్ని పంపుతున్నట్లు వారు తెలిపారు.

## నేడే జాతీయ లోక్ అదాలత్

- న్యాయమూర్తి టి ప్రవళిక



పిడుగురాళ్ల(కాకతీయ)జూలై 4 : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు వారి ఆదేశాల మేరకు జులై 5న అనగా నేడు శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ, పిడుగురాళ్ళ వారి ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లుగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ కమ్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) టి ప్రవళిక శుక్రవారం ప్రకటనలో తెలియజేసినారు. కావున పిడుగురాళ్ళ కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, ఎక్సైజ్ కేసులు, కుటుంబ తగాదాలు, ప్రి లిటిగేషన్ కేసులు (ముందస్తు వాజ్యములను) తదితర కేసులు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చునని తెలియజేశారు. తద్వారా కక్షిదారులకు సమయము ధనము ఆదా అవుతుంది అని తెలియజేశారు. జులై 5న (ఒకటవ శనివారం) న పిడుగురాళ్ళ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో జాతీయలోక్ అదాలత్ జరుగును. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాల్సినదిగా కోరడమైనది.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి వేడుకలు



పిడుగురాళ్ల(కాకతీయ)జూలై 4: దివంగత మాజీ ముఖ్యమంత్రి తమిళనాడు రాష్ట్ర మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతిసందర్భముగా ఐలాండ్ సెంటర్లో గల రోశయ్యగారి విగ్రహమునకు పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కనిగిరి శ్రీనివాసరావు జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ గౌరవ అధ్యక్షులు గుండా రామారావు పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొత్త సాంబశివరావు (వనజ) మద్దాలి సుబ్బయ్య సెక్రెటరీ బండి శ్రీనివాసరావు కోశాధికారి ఆలేటి కనకయ్య ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి సుబ్రహ్మణ్యం జుజ్జూరు పుల్లారావు పల్చూరు ధనుంజయరావు కాకుమాను గోపి కొత్త వెంకటరమణ కొత్త మల్లికార్జున రావు వెచ్చ ఆజిత్ దివ్వెల వాసు ఆతుకూరి వివేక్ చేతిరాల రమేష్ శీను మరియు ఆర్యవైశ్య లు లు పాల్గొన్నారు.

## భక్తి సత్సంగం మరియు గురు పౌర్ణమి హృదయ సమ్మేళనం

నందలూరు (కాకతీయ) జూలై 4: నందలూరు మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గల గొల్లపల్లి నందు నూతనంగా వెలసిన శ్రీ సీతారాముల స్వామి వారి దేవస్థానం నందు ఆరవ తేదీ ఆదివారం నుండి 12వ తేదీ శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుండి భక్తి సత్సంగం మరియు గురు పౌర్ణమి సమ్మేళనం నిర్వహించనున్నట్లు సద్గురు సేవకులు తెలిపారు, ఈ సమ్మేళనం నందు పవిత్రతకు యోగానికి మోక్షానికి శుభానికి చిహ్నమని గురూజీ జ్ఞానానికి ప్రేమకు దైవ అనుగ్రహానికి మార్గదర్శి మీ పుణ్య దినం గురువుగారి ఆశీర్వాదాన్ని పొందేందుకు ఒక అరుదైన అవకాశం అని ఈ కార్యక్రమంలో మీరు మీ కుటుంబ సభ్యులు తప్పక హాజరై పుణ్యఫలాన్ని శుభాన్ని పొందగలరని జ్ఞాన ప్రకాష్ గురూజీ శిష్యులు తెలిపారు.

## రైతులకు పంట బీమా పై అవగాహనా కార్యక్రమం



రాజుపాలెం (కాకతీయ): రాజుపాలెం మండలం రెడ్డిగూడెం గ్రామ సచివాలయంలో ప్రతి రైతులకు అవగాహన సదస్సు జరిగింది. ఎకరాకు 1900/ రైతు చెల్లించిన రైతు కు ఎకరాకు 38000/వరకు భీమా సౌకర్యం ప్రభుత్వం ద్వారా అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో టీడీపీ గ్రామ నాయకులు అల్లా బక్షు, కంపెనీ ప్రతినిధులు యేసు బాబు, ఉద్యాన సహాయకులు రమేష్ గ్రామ రైతులు గ్రామ నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ సౌమ్యనాథ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సౌమ్యనాథ సేవా ట్రస్ట్ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం



నందలూరు కాకతీయ జూలై 4: అన్నమయ్య జిల్లా నందలూరు లో వెలసిన శ్రీ సౌమ్యనాథ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం 4. వ తేది నుండి 13. తేదీ వరకు శ్రీ సౌమ్యనాథ సేవ ట్రస్ట్ భవనం నందు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ట్రస్టు సభ్యులు తెలిపారు. 11.వతేదీ స్వామివారి కళ్యాణము,రోజునసోమల రాజు చంద్రశేఖర రాజు12.వతేదినస్వామివారి రధోత్సవం రోజున రీజన్స్ సంస్థల అధినేత జి ఎన్ నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంనిర్వహించనున్నట్లు సౌమ్యనాథ సేవ ట్రస్ట్ సభ్యులు ఆర్టీసీ రీజనల్ మాజీ చైర్మన్ ఎద్దుల సుబ్బరాయుడు, చక్రాల రామసుబ్బన్న, జంగం శెట్టి సుబ్బయ్య, మోడపోతుల రాము,తెలిపారు కావున భక్తులు విరివిరిగా పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మకు సన్మానం



హైదరాబాద్ హైటెక్ సిటీ శిల్ప కళావేదికలో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ క్షత్రియ సేవా సమితి ఆధ్వర్యంలో విప్లవ జ్యోతి మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు 128వ జయంతి సంబరాలలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ జీ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూసపాటి అశోక్ గజపతి రాజు, విజయనగరం నియోజకవర్గ ఎమ్మెల్యే పూసపాటి అతిధి విజయలక్ష్మి గజపతిరాజు, విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్ రాజు,అతిరథమహారధులు , ఆంధ్రప్రదేశ్, తెలంగాణ క్షత్రియ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.




## ఉచిత వైద్య శిబిరం




రాజుపాలెం (కాకతీయ) : రాజుపాలెం మండలంలోని కొండమోడు గ్రామ పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ నిర్వహిస్తున్న అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమం ఆవరణములో శుక్రవారం రాజుపాలెం మండల వైద్య అధికారి పాల్ రవి గారి ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు వృద్ధులకు ఆరోగ్య పరిక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా డాక్టర్ పాల రవి గారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు పట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నం తినే ముందు చేతుల్ని పరిశుభ్రంగా కడుక్కోవాలని మన ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏమైనా ఆరోగ్య బాధపడుతుంటే వెంటనే మీ దగ్గర ఉన్న ఆశా కార్యకర్తలకు తెలియపరచాలని 20 సంవత్సరాల నుండి ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న గరికిపాటి శంకర్రావు అభినందించారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ప్రియా ఏఎన్ఎం శారద ఆశా కార్యకర్తలు సుజాత మరియమ్మ సైదమ్మ ఆశ్రమంలో ఉన్న చిన్నారులు వృద్ధులు గ్రామంలోని వృద్ధులు పాల్గొన్నారు.

## జి.ఎస్.టి కమిషనర్ సాధు నరసింహారెడ్డి కి ఉత్తమ సేవా పురస్కారం



కస్టమ్స్, జీఎస్టీ అప్పీల్స్ కమిషనర్ సాధు నరసింహారెడ్డి కి కేంద్ర ప్రభుత్వం నుండి అరుదైన గౌరవం లభించింది. జీఎస్టీ దినోత్సవం సందర్భంగా ఇటీవల హైదరాబాద్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో నాగార్జున చేతుల మీదుగా నరసింహారెడ్డి ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. విధి నిర్వహణలో విలువైన ఉత్తమ సేవలు అందించటంతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలలో సమాజానికి ఎనలేని సేవ చేసినందుకు గుర్తింపు గా ఐ.అర్.ఎస్ అధికారి నరసింహారెడ్డి కి కేంద్ర ప్రభుత్వం ఈ పురస్కారాన్ని ప్రకటించింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## హృదయాన్ని కదిలించే సంఘటన !



నల్గొండ జిల్లాలో నార్కెట్ పల్లి మండలంలో మాండ్ర గ్రామంలో ఒక తల్లి చ నిపోయింది.! తన చావు ఖర్చు కోసం తానే డబ్బులు దాచిపెట్టుకుంది. ఎప్పటినుంచో సంపాదించి దాచుకున్న డబ్బును తన దిండులో ఉన్నట్లు తన కొడుకుకు చూపుతూ కన్నుమూసింది. చనిపోయిన తరువాత కూడా సంతానానికి భారం కాకూడదని కోరుకుందేమో ఈ తల్లీ లక్ష్మమ్మా. ఆ తల్లికి నోట్లు రద్దు అయినట్లు తెలియకపోవడం బాధ కలిగిస్తుంది అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ లు చేస్తున్నారు.! ఎంతైనా తల్లి ప్రేమ గొప్ప ది...!